గోలకొండ పత్రిక

103561

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No N 45 | హైదరాబాదు—దక్కన్ | REGISTERED No M 2185

సంపుటము ౨ { ప్రభవ సంవత్సర ఫాల్గుణ శు॥ ౫ బుధవారము (౨౯ ఫిబ్రవరి ౧౯౨౮) { సంచిక ౯౧

మన శాసన నిర్మాణ సభ

(ఒక హితైషి)

ఇటీవల సుల్తానుల్ ఉలూం [illegible] జిల్లాలను పర్యటించిన సందర్భమున మన ప్రధాన మంత్రిగారు శాసననిర్మాణ సభా సంస్కరణ విషయము ప్రభుత్వమువారి యాలోచన యందున్నదని సెలవిచ్చిరి. కనుక మన శాసననిర్మాణసభయందును, బ్రిటిషు హిందూ దేశములోని శాసన నిర్మాణ సభయందును గల భేదములను మనము తెలిసికొనుట ఆవశ్యకము.

బ్రిటిషు హిందూ దేశములోని ప్రతి ప్రాంతమునకు ఒక్కొక ప్రాంతీయ శాసన సభయు, ఢిల్లీ నగరమున నొక సామ్రాజ్య శాసన సభయు కలవు. మనకు శాసన నిర్మాణ సభ రాజ్యమున కంతటికిని ఒకటే కలదు. మన రాజ్య విస్తారము కొద్దిదే కనుక ఈ యొక్కటియే మనకు చాలును. మనము కోరవలసినదేమనగా, ఈ సభ, అంతకంటె ఎక్కువది కాకపోయినను, బ్రిటిషు హిందూ దేశములోని శాసనసభ మాత్రపుదైనను అయియుండవలయుననియే.

౧ సభాసదులు

బ్రిటిషు హిందూ దేశములోని శాసనసభలలో ఢిల్లీలోని పెద్దసభయందు సుమారు ౧౫౦ వరకును, ప్రాంతీయ సభలలో సుమారు ౧౦౦ వరకును సభాసదులుందురు. మన శాసన సభలో ౨౦ కంటె మించి లేరు. ఎక్కువ మంది సభాసదులున్నచో విషయములు ఎక్కువ బాగుగా నాలోచింపబడును. కనుక మన శాసన సభలోని సభా[illegible] సంఖ్య [illegible] [illegible] [illegible] మన దేశమున[illegible] [illegible] మందికి సభాసదుల

చోట్లున్నను నుండవలయునని కోరుట తప్పుగాదని తోచెడిని.

౨ నియోజిత సభ్యుల అధిక సంఖ్య

శాసన సభలో న్యాయముగా అంతయు సభాసదులు ప్రజలవలన ఎన్నుకొనబడినవారై యుండవలయును. కాని బ్రిటిషు హిందూ దేశపు సభలందు నేటివరకు ఇంత ఉదారదశను వచ్చియుండలేదు. అచ్చటి సభలలో ౧ కొందరు ప్రభుత్వాధికారులు, ౨ కొందరు ప్రభుత్వమువారిచేత నియోగింపబడిన ఉద్యోగేతర సభాసదులు, ౩ మిగిలిన వారు ప్రజలవలన ఎన్నుకొనబడినవారు ఉందురు. ఎట్లయినను, ప్రజాప్రతినిధుల సంఖ్య తక్కిన వారియొక్క సంఖ్యకంటె మించియుండును. కనుక ప్రజాభిప్రాయమే జయించుటకు అనుకూలము ఎప్పుడును కలిగియుండును.

ఇక మన శాసన సభ సంగతి చూచితిమా మన దుర్దశకు మితిమేలేదు. ప్రజలవలన ఎన్నుకొనబడు పద్ధతి నేటివరకును లేనే లేదు. రాష్ట్రములోని హైకోర్టు వకీళ్లవలన ఎన్నుకొనబడినవారు ఇద్దరు ప్రతినిధులు కలరు. జాగీర్దారుల వలన ఎన్నుకొనబడిన ప్రతినిధి యొకరు కలరు. తక్కిన వారి విషయమున ఎన్నికతో పనియేలేదు కనుక మనము కోరవలసినదేమనగా మన సభయందును ప్రజలు సభాసదులను ఎన్నుకొను పద్ధతి ఆరంభము అగుటయే కాక, ఇట్టి సభాసదుల సంఖ్య తక్కిన వారికంటె మించియుండవలయును. లేనిచో దేశమునకు కలుగు ఉపయోగమున్న.

౩ శాసన నిర్మాణము

మన సభ ఇప్పుడు చేయుచున్న పని ఇదె యొక్కటియే. ఇదియును తెగిననిర్ణయము గాదు, అధికారులు కాకుండ్ర సభాసదులు చట్టమొకటి ప్రవేశపెట్టదలచినచో ముందుగా ప్రధానమంత్రిగారి యంగీకారము కావలయును. అట్టి యంగీకారము లభించనిచో, మన సభాసదుడు ఊరకొనవలసినదే. గత్యంతరము లేదు. కాని ప్రభుత్వాధికారి యగు సభాసదుడు ఏదైన చట్టముగాని శాసనమును ప్రవేశపెట్టదలచినచో అతని కట్టి యంగీకారము పొందవలసిన నిర్బంధము లేదు. ఈ పద్ధతివలన అధికారులు కాని సభాసదులు ఎక్కువ సేవచేయజాలరు. ఉదాహరణార్థము, సుమారు సంవత్సరము క్రింద అధికారేతర సభ్యుడగు రాయ్ విశ్వేశ్వరనాథు బి.ఏ. ఎల్.ఎల్.బి. గారు మన శాసన సభలో హిందూ విధవా వివాహ శాసనము చిత్తును ప్రవేశపెట్టగోరిరి. అందునకు ప్రభుత్వము వారంగీకరింపలేదు. బ్రిటిషు హిందూ దేశపు సభలలో ఈ విషయము సర్వులకు తెలిసినదే. సర్వులు ఇచ్చినచో శాసనము అయియుండెడిది. దానివలన హిందూ సంఘమునకు [illegible] మన్న. [illegible] కొంత పని జరిగియుండెడిది. ఇట్లు శాసన నిర్మాణము విషయమున అధికారేతర సభాసదులకు ఎట్టి అధికారము లేక అధికారులకు కూడ అట్టి హక్కు లేకుండిన గాని దేశమునకు లాభము కలుగదు.

౪ ప్రశ్నోత్తరములు

మన శాసన సభయందు ప్రశ్నోత్తరముల పద్ధతి నేటికిని లేదు. బ్రిటిషు హిందూ దేశమున ఈ పద్ధతి యుండుటవలన అమిత లాభములు చేకూరుచున్నవి. ఏదైన ప్రజాహిత విషయమును గూర్చి ప్రభుత్వము వారి నడిగి వారినుండి ప్రత్యుత్తరము పొందుటకు ఈ పద్ధతి చాలమంచిది. ఉదాహరణార్థము........తాలూకా తహసీల్దారు లంచములు తీసికొనుచున్నారని ప్రజలు ప్రభుత్వమువారికి దరఖాస్తు పెట్టుకొనిరనుకొందము. ప్రభుత్వమువారికి దరఖాస్తు పైన ఏమిచేసిరో తెలిసికొనుటకు [illegible] పనిలేక [illegible] ఇప్పటి స్థితిలో మన శాసన నిర్మాణ సభ మనకు[illegible]

షయముమీద ఎప్పుడును తోడ్పడ జాలరు. కాని ప్రశ్నోత్తర పద్ధతియే యున్నచో, ఆ తాలూకాయొక్క లేక ఆ జిల్లాయొక్క ప్రతినిధి శాసన సభలో...... ,,తహసీల్దారుగారు విచారించితిరా? ,,ఏమి తెలిసెను?'' ,,ఈ విషయమున ఏమి చేసెదరు?'' ,,లేక ఏమి చేసితిరి?'' అని అడుగును. ప్రభుత్వమువారిట్లు చేసితిమనియో యిట్లు చేసెదమనియో జవాబు చెప్పుదురు. దీని వలన ప్రభుత్వమునకు ప్రజలకును సన్నిహిత సంబంధ మేర్పడును. న్యాయము జరుగును. కనుక ఈ ప్రశ్నోత్తరముల పద్ధతి మన శాసన సభలో ప్రవేశ పెట్టుట అన్నిటికంటె ముఖ్యమగు అవసరము! అప్పుడు గాని దాగియున్న యెన్నియో లోపములు బయట బడవు!

౫. తీర్మానములు

దేశాభివృద్ధి కరములగు తీర్మానములు ప్రవేశ పెట్టు పద్ధతియు మనశాసన సభలో లేదు. బ్రిటిషు హిందూ దేశములో నీ పద్ధతి కలదు. దీని మూలమున శాసన సభా సభ్యులు ఎన్నియో ఉత్తమములగు తీర్మానములను చేయించి ప్రభుత్వము వారివలన వానికి అమలు జరిపించు చున్నారు. ,,పాఠశాలలందు మెట్రిక్ తరగతి వరకును చెప్పు విషయములను బాలుర మాతృభాషలోనే బోధింప వలయును'' యని కాని, ,,ఆరంభపు కోర్టు (మున్సిఫ్ అదాలతు) లో వ్యవహారములన్నియు తెలుగు జిల్లాలలో తెలుగు భాషయందు జరుగవలయు'' నని గాని తీర్మానములు మన శాసన సభాసభ్యులు ప్రవేశ పెట్టి అంగీకారమును పొందగల్గినచో మన ప్రజలకు మన దేశమున కెంత లాభముగ నుండునో యూహింపుడు! కనుక తీర్మానముల పద్ధతికూడ మనము ప్రభుత్వమువారి కోరవలయును.

౬. ఆదాయ వ్యయములు.

రాజ్యముయొక్క ఆదాయవ్యయ పట్టిక (బడ్జెటు) ను అందులోని వివరములను చర్చించి అంగీకరించుట బ్రిటిషు హిందూ దేశములోని శాసన సభలు చేయుచున్న మరియొక ముఖ్య కార్యము. దీని వలన ఎన్నియో లాభములు కలవు. అనవసరములగు వ్యయములను తొలగించుటకును, అత్యవసరములగు కార్యములకై ప్రభుత్వమువారు ధనమిచ్చునట్లు చేయుటకును ఈ పద్ధతి ఎంతయో ఉపయోగకరము. శాసన సభలో నీపని జరుగ నారంభించినచో, మన రాష్ట్రమున కొన్ని విషయములలో మార్పు తప్పక కలుగును. దేశాభివృద్ధికరములగు ఎన్నియో కార్యములకు ద్రవ్యము లభింపగలదు. ఉదాహరణము కొరకు చూడుడు. మన దేశములో ప్రజలుస్థాపించిన ఎన్నియో గ్రంథాలయములు, పాఠశాలలు ద్రవ్య లోపముచేత కొంతకాలమునకు మూతబడుచున్నవి. ప్రభుత్వమునుండి వీనికి మనము ద్రవ్య సహాయము పొందించినచో ఇట్టి సంస్థలెంత బలమైన స్థితికి రాగలవు. ఇది చెప్పవలెనా? దేశముయొక్క ఆదాయ వ్యయములను గూర్చి చర్చించి ఆదాయవ్యయ పట్టికను సిద్ధము చేయుటయందు ప్రజా ప్రతినిధులకధికారము దొరకిన లేదా! కనుక ఈ పద్ధతియు మన శాసన సభలోనికి వచ్చునట్లు మనము దయాళువులగు మన ప్రభుత్వము వారిని ప్రార్థింప వలయును.

ముగింపు

ఇట్టి పద్ధతులు గలిగిన ఉత్తమ శాసన సభకొరకు ఈ రాష్ట్రముయొక్క ప్రజా క్షేమ చింతకులందరు యత్నింపవలసి యున్నది. శ్రీ ప్రధాన మంత్రిగారు దయా పూర్వకముగా ఆలోచించెదరు గనుక మనము చేయవలసిన దేమియు లేదని యూరకుండినచో లాభము లేదు. దేశీయులు కూడి ఈ విషయములు చర్చించి ప్రజాభిప్రాయమును ప్రభుత్వమువారికి సవినయముగా మనవి చేసికొని మాటిమాటికి వారికజ్ఞాపకము చేసి అవి ప్రాంతీయముగా కృషి చేసినగాని కోర్కెలు నెరవేరవు! నిజాం రాష్ట్రవాసుల కింకను మహాదృష్టము పట్టించి యుండరాదా? మనకు దనమేదైన మార్పునకు? చూతముగాక!

బొంబాయి ఆంధ్రజన సంఘము

ఆంధ్రవాఙ్మయము, కవిత్వము, సంగీతము

శ్రీయుత నరసింహాచార్యగారి గంభీరోపన్యాసము

౧౯ ఫిబ్రవరి ౧౯౩౭ తారీఖున ఆంధ్రజనసంఘము తరఫున బొంబాయిలో కామాటీ పురపు బజారు గోడున తెలుగు పాఠశాలలో బొంబాయి ఉన్నత న్యాయస్థానపు వకీలు శ్రీయుత ఎస్. సి. నరసింహాచార్య బి. ఎ. ఎల్. ఎల్. బి. గారు ఆంధ్రవాఙ్మయము, కవిత్వము, సంగీతము, వీటియొక్క పతనము గూర్చియు గాంభీర్యోపన్యాసము నొసంగిరి. ఈ ఉపన్యాసము గంటన్నరవరకు అవిచ్ఛిన్నముగ జరిగినది. రావుబహద్దూరు ఎ. ఆర్. పైడి యం. గౌరవ సెక్రెటరీ (జె. పి.) బొంబాయి గారు అధ్యక్షత వహించిరి. సభకు [illegible] ప్రముఖులు అరుదెంచిరి. శ్రీయుతులు. రంగరాజయ్య నర్సాగారు, విఠలరావు, అల్లాడి దేసాయి గారు, గణపతిరావు గుంటుకగారు, రెడ్డి గారు, ఎస్. వి. ఆచారి గారు, నారాయణరావు రాజన్న గారు, బాబాసాహెబ్ బాబాజీ గారు మరి తదితరులు. కూడ సభలోనుండి ఉపన్యాసమును ఆసక్తిముగ ఆలకించిరి.

శ్రీయుత నరసింహాచార్యగారు కరతాళధ్వనుల మధ్య ఈ క్రింది రీతిగను ఉపన్యసించిరి

నేను ఆంధ్రవాఙ్మయమును గూర్చియు కవిత్వ సంగీతములను గూర్చియు ముచ్చటించి ఈ ప్రాంతముల కలకొన్ని మన భాషావిషయక దురభిప్రాయము ల తొలగించ దలచుకొంటిని. రెండు సంవత్సరముల క్రిందట పూనా నగరమున ఒకమారు ఆంధ్రసంఘపు సభలో ఉపన్యసించి నప్పటినుండియు సంకల్పముతో నుంటిని. బొంబాయి ప్రాంతములగల ఆంధ్రప్రముఖులు తెలుగుతలో, ఆంధ్రవాఙ్మయమునకు స్వప్రకాశత్వము లేదనియు, అది అంతయు తర్జుమాలతో నిప్పు మరిదేనితోను నింపబడలేదనియు మొదలగు భావములు వ్యాపించియున్నవి. దీనికి తగినట్లు మన ఆంధ్రవిశ్వవిద్యాలయపువారి కొన్ని పెద్ద మార్గములు ఈ వ్యాప్తికి సానుకూలపడుచున్నవి. అనేకులు ఇదివరకు ఆంధ్రవాఙ్మయము విషయములో వ్రాయబడిన ఆంగ్లగ్రంథములు బహుతక్కువ యగుటవల్ల పరభాషీయులు ఆంధ్రులలో తెలుగు భాషనెరిగిన వారికి అదితరులకు ఆంధ్రభాషపై గౌరవము బహుతక్కువ యగుచున్నది. ఈవరకు వ్రాసిన గ్రంథములయందు ఆంధ్రప్రబంధముల గూర్చి వ్రాయబడినవే గాని, అనేకముగా రచింపబడిన కీర్తనలు, పదములు, గోపకావ్యములు, నాటకములు, కృతులు మున్నగు వానిని గూర్చి చర్చించి, ప్రాచ్య [illegible] అనబడు ఆంధ్రభాషా ప్రాముఖ్యతను పూర్తిగా చూపుటకు ఏర్పాటు గావిం[illegible] పక కొత్తయినట్లు మరింత శ్రద్ధచూపి ప్రయత్నములను జేయవలసినది. అదిగాక ఆంధ్రులలో ఇంగ్లీషు భాషలో అతిశీఘ్ర దలమువారికిని ఇంగ్లీషు కవిత్వమే కవిత్వముగాని ఇంగ్లీషు వాఙ్మయమే వాఙ్మయము గాని ఆంధ్రవాఙ్మయము తక్కువదియని నిర్ధారణ చేయుచున్నారు. [illegible] కాలములో ఆంగ్లేయ వాఙ్మయాభిమానులు [illegible] తెలుగు పండితులు అతితక్కువ. ఈ సాధ్యాయులను గూడ తెలుగు పండితులు ఆంధ్రములో మాట్లాడుటను గాని వ్రాయుటను గాని [illegible], ఆత్మ భాషాజ్ఞాన శూన్యతయే గౌరవప్రదముగా తలంచుకొనుచు, బాలురతో ఆంధ్రమున మాట్లాడుటయే తప్పిదముగా తలంచుకొని, వారలకు గూడ భాషపై విముఖత పుట్టించ ఏర్పాటు చేయుచుండిరి. నేను చదువుకొను కాలములో నేను చూచినంత మట్టుకు ఆంధ్రమున ప్రవేశముగల ఆంగ్ల ఉపాధ్యాయులు బహుతక్కువ. వారైనను ఎప్పుడైన ఆంధ్రమున వారితో ముచ్చటించుటకును, మాట్లాడుటకును వారికి భయము పుట్టించుచుండెను. అట్టి స్థితిలో సరిగా పద్యము చదువగలవారు లేకనే యుండిరనిన ఆశ్చర్యము కాదు.

తరువాత ఉపన్యాసకులు ఆంధ్ర వాఙ్మయము పురాతన వైభవమును, ఆంధ్ర [illegible] సహస్ర [illegible] లలో గూడ [illegible], అప్పటినుండి తెలుగు భాష వాఙ్మయములో నున్నదనియు, క్రీ. శ. ౧౦౨౦ సంవత్సరమున రాజరాజనరేంద్రుని కాలమున నన్నయ భారతము వ్రాయబడి నప్పటినుండి వాఙ్మయములో నున్నదని తెలుపుచు [illegible] సాధించిరి. ఎన్నియో కావ్యములు, ఎన్నియో గ్రంథములు అదివర కుండవలసి ఒక్కమారు అంత ఉత్కృష్టముగా భాషోత్పత్తి యగుట అసమంజసమని ఇంగ్లీషులో చాసరు [illegible] కావ్యములు [illegible]. వాఙ్మయము లేకనే [illegible] భాషమాత్రము క్రమముగా అభివృద్ధి చెందినదని నన్నయ కాలముకన్న ఈ కాలమున భాషకు కలిగిన అభివృద్ధి ఏమి! నన్నయనుండి ప్రస్తుత కాలమువరకు పరిప[illegible] తీసికొనిపోవు [illegible] ఒక్కటే ఉన్నదా అని అడిగిరి. చాళుక్యులయొక్క కాలములో ఆంధ్రాభివృద్ధి [illegible], తరువాత ఓరుగల్లు సామ్రాజ్యము నాటి ఆంధ్ర వాఙ్మయ చారిత్రమును తరువాత విద్యారణ్యులకము, రాయల కాలమును [illegible] సాధికృతను, కవుల ప్రాముఖ్యతనుగూర్చి ముచ్చటించుచు, కవులయొక్క [illegible] గుణగణములనుగూర్చి ప్రస్తావించిరి. కవి బ్రహ్మ తిక్కన సోమయాజి [illegible] గంటి [illegible] గూర్చియు, తిమ్మయసూనుని [illegible] యొక్కయు, [illegible] యొక్కయు, [illegible] పోషణమును, తెనాలి రామకృష్ణుని హాస్యరసమును గూర్చియు ముచ్చటించిన తరువాత సర్వరసములలోను ఆంధ్ర వాఙ్మయము సంపూర్ణత్వము నొందెను. ఏ భాషకును తీసిపోదు. ఆంధ్రకవులు త్యాగరాజు కీర్తనలును తదితరములను పాడి ఆనందింపజేసిరి. అరవ వారి పిల్లలుకూడ తెలుగు కీర్తనపాడునది [illegible] సత్యమూర్తి గారొక మాట చెప్పియుండెను. వింధ్య కొండలు, కన్యాకుమారి అగ్రము వరకును తెలుగు [illegible] తప్ప మరే [illegible]. [illegible] ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు [illegible]. [illegible] ఆంధ్రకవుల [illegible] పురందర దాసు [illegible] త్యాగరాజు [illegible] పాశ్చాత్య పండితులకు [illegible] ప్రపంచములో గొప్ప గ్రంథములలో [illegible] మన పల్నాటి వీరుల చరిత్రము తెలుగు [illegible] మహాప్రబోధమున్నవి. ఆంధ్రకవులు [illegible] విదర్భ [illegible]. మన [illegible] యుద్ధము [illegible] కథలు [illegible] బొంబాయి పూనా ప్రాంతములందు [illegible] అనేకమార్లు [illegible]. మన [illegible] మాదన్న మంత్రులయొక్కయు, [illegible] గోపన్న కీర్తనలు [illegible] మన ఆంధ్ర సోదరులు [illegible]. ఏ భాషలోకంటె ఆంధ్రభాషలో సంగీతమునకు సాహిత్యమునకు పరమ [illegible] యున్నది. కాని మన [illegible] సంగీత [illegible] దాని వర్ధిల్లు [illegible] పరమ శక్తి లేదు. నేను ప్రాచ్యముగా తెలుగు పద్యములు చదివినప్పుడు నా స్నేహితులగు [illegible] పాశ్చాత్యులును, పార్సీలును, అర్థము తెలియకపోయినను ధ్వనివిని పరమానంద పరవశులైరి. [illegible] కలిగినదని [illegible] లేదని [illegible] ప్రాచ్యముగా [illegible] మరి [illegible] రాజభాషను బొంబాయి [illegible] దరిచేరనీయకుండుట [illegible] ప్రపంచములో ఏ భాషకును ఆంధ్రభాష [illegible] సంగీతములో చదివి [illegible] ఉమర్ ఖయామ్ [illegible] దువ్వూరి రామిరెడ్డి గారు [illegible] పద్యముల [illegible] గ్రంథమున్నారు. దేశభాషలో ఏ భాషయు అభివృద్ధిగా లేదని [illegible] కాలేజి [illegible] పత్రికలో వ్రాసెను. ఆంధ్ర భాష అంగ్లముతో అభివృద్ధిలో లేదని [illegible] ఆంధ్ర భాషాజ్ఞాన శూన్యులుగాని, తెలుగున్న [illegible] గాని అయి యుండవలెను. మన పద్ధతులనుబట్టి [illegible] ఆంగ్ల భాష ఎన్నియో విధముల తెలుగు భాషకన్న [illegible] యున్నదని గాఢముగా నమ్ముచుండియు దేశ కాలముల ననుసరించి కొంత [illegible] తెలుగు ప్రస్తుత విద్యా విధానముల [illegible] చెప్పి కరతాళ ధ్వనులు చెలరేగ విరమించిరి.

అధ్యక్షులు రావుబహద్దూరు

గారు సభను ముగించుచు శ్రీయుత నరసింహాచార్య గారి [illegible] [illegible] పరభాషలకు [illegible], అట్టి [illegible] ఉపన్యాసము

[illegible]

లైఫు ఇన్సూరెన్సు (జీవితబీమా)

పి. సూర్యనారాయణ శాస్త్రి

[illegible]

[illegible]

వివిధ విషయములు

భారత శాసన సభ

ఈనెల ౨౦ తేదినాడు లెజిస్లేటివు అసెంబ్లీయందు సర్ జార్జి రేయినీగారు రైల్వే బడ్జెట్టును ప్రవేశపెట్టిరి.

౧౯౩౪—౩౫ సంవత్సరములో కిమ్మత్తయిలు ల్వేల క్రొత్త అంచనా ప్రకారము ౧౨౩ కోట్ల ౪౬ లక్షల రూపాయిలు మిగులుకబడినవి ఇందులో 1 ⅔ కోట్లు నిచ్చింపబడును తెవరలో రనివ్యాకు ౭౩౭ లక్షలు రూపాయిలు దీసివేయుదురు. మిగతా ౪౪ కోట్లు రూపాయిలు రైల్వే మూలధనములో చేయబడును.

౧౯౩౫—౩౬ బడ్జెట్టు అంచనా ప్రకారం ౧౦ కోట్ల ౫౦ లక్షలు మిగులుగలదని యంచనా వేయబడినది.

కాశ్మీరు, ఈశాన్య ఇండియాను, గ్రేటు ఇండియను పెనిన్సులారు రైల్వేలలో 80 మైళ్లకు మించిన ప్రయాణములకు మైలుకు ఇరవదియ్యేడి పోవ్వన తగ్గించబడును. కంపెనీలచే నడుపబడుచున్న రైల్వేలను కూడ రేట్లను తగ్గించవలయునని యుత్తర ప్రత్యుత్తరములు జరుపుచుండుట

పార్సెల్సు, సామానుల రేట్లలో నూటికి ౧౫ పాళ్లు తగ్గించబడినవి.

కిరసనాయిలు, ఎరువులు, తెలికపిండి, బెల్లము, పెట్రోలుల మీద రేట్లు తగ్గింపబడినవి. ప్రభుత్వపు రైళ్లమీద గుఱ్ఱములు, పశువులు, మోటారు కార్లకును రేట్లు తగ్గించబడునని సూచింపబడినది

రైల్వేబోర్డుగ్రాంటు

సభ ౨౨ వ తేదీన మరల సమావేశమయ్యెను

రైల్వే బోర్డు గ్రాంటును ఒక్క రూపాయికి తగ్గింపవలయునని జమ్నాదాసు మెహతాగారు ఉపపాదించుచు ఇట్లు చెప్పిరి—రైల్వేబోర్డు నియమనము కమీషను పంపినదే యని చెప్పవలెను. సభవారి అభిప్రాయములను పాటింపక రైల్వే బోర్డువారు తమ కార్యములను నిర్వహించు కొనుచున్నారు రైల్వే బోర్డునందొక సభ్యుడు భారతీయుడుగా నుండవలయునని సభవారెన్ని పర్యాయములు కోరినను ప్రభుత్వము వారందులకు అంగీకరించుట లేదు. రైల్వేలలో ఉన్న ఉద్యోగములందు భారతీయుల సంఖ్య అల్పముగా నున్నది రైల్వే వాగన్లు అనుకొనుట యందుగూడ ప్రభుత్వమువారు విపరీత విధాన మవలంబించుటచే భారతదేశ పరిశ్రమ క్షీణించి పోవుచున్నది. దీనిపై తీవ్రముగ చర్చ జరిగినవెనుక ఉపపాదన ఓటుకు పెట్టబడెను

అనుకూలముగ ౭౦ మంది ప్రతికూలముగ ౫౫ మంది సభ్యులుండగా తీర్మానము అధిక సంఖ్యాబలముచే నిరాకరింపబడెను.

తరువాత ఎస్. ఎస్. జోషీగారు, బోర్డులో భారతీయులు లేనందున అసమ్మతి సూచకముగా బోర్డు కొరకు గ్రాంటులో వేయి రూపాయిలు తగ్గింప వలెనని ఒక క్యేసు

జయకరుగారి తీర్మానము ఆమోదింపబడుట

(౨౫ వ తేదీని భారతశాసనసభ సమావేశమయ్యెను

నిమ్న జాత్యుద్ధరణము

ప్రశ్నోత్తరముల తరువాత జయకరుగారు ఈ క్రింది తీర్మాన ముపపాదించిరి:—నిమ్న జాతులయందు విద్యను వ్యాపింపచేయుటకై ప్రత్యేకపు ఏర్పాటులను గావింపవలయునని స్థానిక ప్రభుత్వములకు కేంద్రప్రభుత్వమువారు ఉత్తరువుల నివ్వవలయునని యు, అన్ని ఉద్యోగములందును నిమ్న జాతులవారిని చేర్చుకొనవలయునని యు సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

తీర్మాన ముపపాదించుచు జయకరుగారిట్లు చెప్పిరి —నిమ్న జాతుల విషయమై ప్రభుత్వమువారు మాటకపు ప్రేమను చూపుచున్నారే గాని నిజముగ వారి అభివృద్ధి విషయమై పాటుపడుటలేదు. పంజాబు శాసనసభలో ఒక సభ్యునికి ప్రత్యుత్తర మిచ్చుచు పోలీసు ఉద్యోగములు నిమ్న జాతులవారి కివ్వబడుట లేదని ప్రభుత్వమువారు ప్రకటించిరి ప్రభుత్వమువారు ఇకనైన నిరాదరణము విడనాడి నిజముగ నిమ్న జాత్యుద్ధరణమునకు పూనుకొనవలెనని కోరుచున్నాను

ప్రభుత్వసభ్యుని సమాధానము

ప్రభుత్వసభ్యుడు బాజ్ పాయిగారు ఈ క్రింది విధముగ ప్రత్యుత్తరమిచ్చిరి—నిమ్న జాతుల బాగుకొరకు చక్కగా యున్నారనియు చెప్పుటకు వీలులేదు. సంయుక్త రాష్ట్రములలో బ్రాహ్మణులు కొందరు నిమ్న జాతుల వారికన్నను హీన స్థితియందున్నారు విద్యాశాఖ ప్రజాయత్త శాఖ యగుటచే రాష్ట్రీయ విషయములందు ఇండియా ప్రభుత్వమువారు జోక్యము పుచ్చుకొనుటకు వీలులేదు. కాని ఇండియా ప్రభుత్వమువారి పరిపాలనమునకు లోబడిన ప్రదేశములందు ఏమి చేయబడినదో సభ్యులకు తెలిపెదను. ఇండియా ప్రభుత్వమువారి పరిపాలనమునకు లోబడిన ప్రదేశములందు నిమ్నజాతులకు చేరినవారి సంఖ్య ౧౫౦౦౦ ఈ ప్రదేశములందు విద్యను వ్యాపింప చేయుటకై గత సంవత్సరము ౩౫ వేలు ప్రత్యేకింపబడియున్నవి.

లాలా లజపతిరాయిగారి సవరణ

నిమ్న జాత్యుద్ధరణమునకై కోటి రూప్యములు ప్రత్యేకించవలయుననియు, అన్ని బావులను వీధులను ఉపయోగించుటకు అస్పృశ్యులకు అధికారము నుండవలయుననియు లాలా లజపతి రాయిగారొక సవరణ ముపపాదించుచు ఇట్లు చెప్పిరి—నిమ్న జాతులలో విద్యార్థుల సంఖ్య గడచిన సంవత్సరములలో ఎక్కువైయుండవచ్చును. కాని నిమ్న జాతులవారిలో నూటికి తొంబదిమంది నేటికిని ఒకరుకూడ విద్య నభ్యసించుట లేదని చెప్పవలెను కావున నిమ్న జాత్యుద్ధరణమునకు ప్రభుత్వమువారు కోటి రూప్యములు ప్రత్యేకింపవలయుననియు వారికి సమాన గౌరవాధిక్యము లుండవలయుననియు కోరుచున్నాను.

కోటి రూప్యములు ప్రత్యేకింపవలయునను లజపతిరాయిగారి సవరణ అధిక సంఖ్యాకులచే నిరాకరింపబడెను. నిమ్న జాతులయందు విద్యను వ్యాపింపచేయ ప్రత్యేకపు ఏర్పాటులను చేయవలయుననియు నిమ్న జాతులవారికి అన్ని ఉద్యోగములు ఇవ్వవలయునను జయకరుగారి తీర్మానము అధిక సంఖ్యాకులచే ఆమోదింపబడెను. అంతటిలో సభ రేపటివరకు లేవని అధ్యక్షుల చేయబడెను.

మద్రాసు సమిష్టి తీర్మానము

ఇదివరలో మద్రాసులో మాడరేట్ జరుపవలెనని ఆంధ్రకాంగ్రెసు సంఘమువారు, తమిళనాడు కాంగ్రెసు సంఘమువారు కేంద్రాధిప్రాయముల నిచ్చియుండిరి, తరువాత తమిళ నాడు, ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గములవారు ఇట్లు తీర్మానించిరి సైమను కమీషనువారు మదరాసు వచ్చుదినమున హార్తాల్ జరుపవలెను సైమను కమీషను బహిష్కరించుటకు అన్ని విధముల పాటుపడి ప్రచారము సాగించుటకు బహిష్కార సంఘమువారి కధికారము నొసంగబడెను.

రాష్ట్రీ ప్రజలందరును స్వదేశీవ్రతము నాచరింపవలెనని యు విదేశవస్త్రములను బహిష్కరించవలెనని యు ఈసమిష్టి సంఘమువారు తీర్మానించుచున్నారు

సంస్థానాధీశుల శాసన సభ

సంస్థానాధీశుల శాసన సభా సమావేశము ఫిబ్రవరి ౨౦ తేదీన జరిగెను. సభకు పాటియాలా, కపుర్తలా, బికనీరు, అల్వారు, కాశ్మీరు, బరోడా, పాలిటానా, నవద, ధరంపూరు, ధారు, ఝాలవారు, భోపాలు మున్నగు సంస్థానాధీశులు తమ మంత్రులతోను కార్యదర్శులతోను విచ్చేసిరి

ఈ సభా వ్యవహార చర్చలను పత్రికా ప్రతినిధులు ప్రకటించుటకుగాను, పత్రికా ప్రతినిధులను సభలోనికి రమ్మనుటకు సమ్మతించుటలేదు.

పటియాలా మహారాజుగారు ప్రారంభోపన్యాసములో కొన్ని ముఖ్యమైన సంగతులను సూచించిరని తెలియుచున్నది. స్వదేశ సంస్థానాధీశులు యూరోపు దేశమునకు వినోదార్థము పర్యటనములు చేయుచు సంస్థానాదాయములను వృథా వ్యయము చేయరాదని హెచ్చరించిరి ధనాదాంతరములుగలు తమకుండుటకన్న సంస్థానపరిపాలన స్వయముగా చూచుకొనుట తమకు కర్తవ్యమని చెప్పిరి. ఆయా సంస్థానములలో న్యాయపరిపాలనాధికారమును, న్యాయవిచారణాధికారమును ఒకే అధికారికి వశము చేయరాదని హెచ్చరించిరి సంస్థానములలోని పరిపాలనా విధానములను అధికారులను సమర్థులుగాను, ప్రయోజనకారులుగాను చేయవలెనని హెచ్చరించిరి

స్వదేశ సంస్థానాధీశులు సింహాసన మెక్కుటకు అర్హులైన యుక్తవయస్సు పరిమితి 18 సంవత్సరము లుండరాదనియు 21 సంవత్సరములుండవలెనని యు తీర్మానము ప్రతిపాదించిరి

ఈ తీర్మానమును కపుర్తలా మహారాజాగారు బలపరచిరి

సింహాసన మెక్కెడి సంస్థానాధీశులు యూరోపు దేశముల యందు పంచాంగము నేర్చుకొనవలెనని కూడ అల్వారు ఉపపాదించిరి.

ఈ విషయములో బికనీరు మహారాజుగారు ప్రతిఘటించిరి. యూరోపు యాత్రవల్ల నష్టమేగాని లాభము లేదని వాదించిరి

చిట్టచివరకు పటియాలా మహారాజుగారు ఇరుపక్షముల వారికిని సమాధాన పూర్వకముగా నిట్లుచెప్పిరి.

గద్దెనెక్కవలసియున్న సంస్థానాధీశుడు 18 సంవత్సరముల వయస్సువాడై యున్నప్పటికిని అతడు అర్హమైన వ్యక్తిత్వము కలిగియున్నాడో లేదో ఆ సంస్థాన దర్బారులవారే నిర్ణయించవలెనని, అర్హమైన వ్యక్తిత్వము లేని యెడల 21 సంవత్సరముల వయస్సు వచ్చిన తర్వాతనే గద్దెనెక్కనిచ్చుటకు విధించవలెను సభవారిచే ఆమోదింపబడెను

గోలకొండ పత్రిక

ప్రభవ సంవత్సర ఫాల్గుణ శు॥ ౫

బుధవారము

నిమ్నజాతులు

నిమ్నజాతుల విషయమైన చర్చ శాసన సభల కెక్కినది ఇది శుభావహము. ఏదేశ సాంఘికోద్యమము విజయమొందవలెనన్న స్వయంకృషి, ప్రజాసానుభూతి, ప్రభుత్వ సహాయము కావలసియున్నవి. ఈ నిమ్నజాతుల అధమస్థితి హిందూ మతమునకును, హిందూ సంఘమునకు కళంకమని గ్రహించి హిందువులు ఓపినకొలది వారి అభ్యుదయమునకు పాటుబడుచున్నారు. నిమ్నజాతులవారును స్వయంసహాయమే అత్యుత్తమ సహాయమని దెలిసికొని శక్తివంచన లేక తమ అభ్యున్నతికై అన్నివిధముల శ్రమిసలుపుచున్నారు. కాని ప్రభుత్వమువారు మాత్రము నేటివఱకు వీరియభివృద్ధి గూర్చి తగు ప్రయత్నము లేమియు చేయుటలేదు సమయము వచ్చినప్పుడెల్ల నిమ్నజాతుల హీనస్థితిగూర్చి మాత్రము, భారతీయుల నెత్తిపొడచుచుందురు. ఇట్టితఱి కేంద్ర శాసనసభయే ఈ సమస్యను చేతగొని తగు ఏర్పాటులు చేయుటకు యత్నించుచుంటయు సమంజసముగ నున్నది.

జయకరుగారి తీర్మానము, నిమ్నజాతులలో విద్యావ్యాప్తికై ప్రత్యేకపు ఏర్పాటులను, ప్రభుత్వోద్యోగములకు సమానపు హక్కులను [illegible]చుచున్నది ఇది బాగుగనే యున్నది కాని దీనికంటె [illegible] ఉపపాదన శ్రేష్ఠముగ [illegible] విద్యావ్యాప్తికై ఏర్పాటులు చేయవలెనని పలికి, దీనిని ప్రభుత్వము వారి దయాధర్మములపై విడుచుటకు బదులు కోటి రూపాయిలు ప్రత్యేకింపవలెనని కోరుచున్నది. భారత ప్రభుత్వమువారి వాగ్దానములకు పరిమితి లేదు. వారి వాగ్దాన భంగములకంతకంటె పరిమితిలేదు. ఇట్టి సందర్భమున నిశ్చయమగు ఏర్పాటు చేయుటుత్తమము గదా! కాని ప్రభుత్వసభ్యుడు నిమ్నజాతుల విద్యకై సంవత్సరమునకు రెండులక్షల రూపాయిలు ప్రత్యేకింపబడుచున్నవనియు, నిమ్నజాతి విద్యార్థుల సంఖ్య నానాటికి అభివృద్ధి చెందుచున్నదనియు, నేడు వివిధ రాష్ట్రములలో విద్యార్థులీ క్రింది తీరున గలరనియు చెప్పుచు ఉపపాదన నెదిరించెను.

మద్రాసు	౩,౦౯,౦౦౦
బొంబాయి	౧౧౬,౦౦౦
బెంగాలు	౩,౧౦,౦౦౦
సంయుక్తరాష్ట్రము	౭౪,౦౦౦
పంజాబు	౯౮,౦౦౦
మధ్యపరగణాలు	౩౭,౦౦౦

ఇట్లు మొత్తముమీద నేడు బ్రిటిషు హిందూదేశమున ౯,౬౭౦౦౦ నిమ్నజాతులవిద్యార్థులు గలరనియు, ౧౯౧౭ సంవత్సరమున వీరిసంఖ్య ౧,౯౫౦౦౦ మాత్రమే యుండెననియు, ఈ యభివృద్ధి పరిగణించి, ప్రభుత్వమువారి ఏర్పాటులతో సంతుష్టి చెందియుండవలెననియు [illegible]గారు కోరిరి ఈ పాటి కృషికి ప్రభుత్వము వారు గర్వపడ నవసరము లేదు హిందువులలో పనేకులీ విషయమున అనమానమగు కృషి సలుపుచున్నారు. బిర్లాగారి శ్వేషసోదరు డొక్కరుమాత్రమే నెలకు ౩౦ వేల రూపాయలవఱకు దీనికై వెచ్చించుచున్నారు సాధారణపు వ్యక్తులే యింత పాటుబడుచుండ ప్రభుత్వము వారాపాటి పనిచేయుటలో విశేషమేమియు లేదు. ఇందుకు నూరారు కోట్లకొలది రూపాయిలు సైన్యముపై ఖర్చుపెట్టుచు ౧౦ లక్షలు మాత్రమే నిమ్నజాతులకై వినియోగించుచున్నారని సిగ్గుపడవలసియున్నది ఈ పాటి ధనమైనను, విద్యావిధానము మంత్రుల పరము [illegible] నిమ్నజాతులవిద్యకై లభించుచున్నది. ఇంతకు పూర్వమీ విషయమై [illegible] దొరతనము వారు సంపూర్ణ నిరాదరణము జూపుచుండిరి నేటింతమంది నిమ్నజాతి విద్యార్థులున్నను, నగటున మాత్రము నూటికొక్కరైనను విద్య నభ్యసించువారు లేరు. కాన వీరికై ప్రత్యేకముగ కోటి రూపాయిలు వినియోగించుట అసమంజసము కానేరదు.

ఇంతియే కాదు. నిమ్నజాతుల యొక్క ప్రస్తుత కేవలము విద్యావ్యాప్తిచే గట్టెక్కవు. ప్రస్తుతము వారి కష్టము లు విద్యా విహీనతవలన జనించినవి కావు. అవి సాంఘిక దౌర్జన్యము వలన కలిగినవి. వారిని రోడ్లమీద నడువనీయరు; బడులలోనుండి పోనీయరు, బావుల నుపయోగింపనీయరు. ఈ బాధలు విద్యా విహీనత కంటె వారి నెక్కువ పీడించుచున్నవి ఈ కష్టములను తొలగింప [illegible] రాయిగారు గొప్ప ఉపచారమును సూచించిరి. కాని దీనిని ప్రభుత్వమువారంగీకరించి కొనసాగనియ్యలేదు. దీనివలన ప్రభుత్వమువారు నిమ్నజాతులపట్ల ప్రకటించు [illegible] కేవలము కపట నాటకమని విశదమగుచున్నది. ఇంతటికైనను నిమ్నజాతుల నాయకులు కండ్లు దెఱచి, ప్రభుత్వమువారి మోసపుదాయకుల నడవడి [illegible]భ్రమలను వీడి, జాతీయ సంఘమువారితో చేతులుగలిపి, స్వసంఘాభివృద్ధికిని, దేశ స్వాతంత్ర్యమునకును పాటుబడుదురా?



వార్తలు

గుంటూరులో హర్తాళ్

సైమను సంఘమువారు గుంటూరు చేరిరి. పల్లకెంపా ఊరేగింపు వారి నెదుర్కొనెను. "సైమనయ్యా చాలు సీమకెళ్ళుమయ్యా" అన్న ప్రకటనలు అంతట ప్రత్యక్షమయ్యెను ౧౦౦౦ ప్రజలుగల బహిరంగ సభలో దేశభక్త [illegible]లగు నాయకులుపన్యసించిరి. సంపూర్ణముగ హర్తాళ్ జరిగెను

ఆఫ్ఘన్ రాజు—జర్మనీ సన్మానము

ప్రాచీన సామ్రాజ్య వైభవములో జర్మని అమానుల్లా రాజుగారిని సన్మానించెను. ప్రెసిడెంటు హిండెన్‌బర్గు, మంత్రి వర్గమువారు, వెర్హాగరు స్టేషనుకు బోయి అమానుల్లా రాజుగారిని ఆహ్వానించిరి. అయిదు గుఱ్ఱపు బండ్లను ప్రత్యేకముగ రాజుగారికి నియమించిరి. రాజుగారి గౌరవార్థము అశ్వికదళము, అశ్వారూఢులైన పోలీసు దళములను నియమించిరి. ఆ వీధులు ఆఫ్ఘన్ పతాకములతో అలంకరించిరి.

స్థానిక వృత్తాంతములు

కేంద్రసంఘ కార్యదర్శియగు మాడపాటి హనుమంత రావుగారు నేటి యుదయపు బండిలో స్వగ్రామము వెళ్ళియున్నారు. అచ్చటినుండి తెనుగు జిల్లాలలో ఈ నెలవు దినములందు కొంతవరకు పర్యటనము చేయదలచి యున్నట్లును. వీరితో శ్రీయుత వీయన్ శర్మ (బి ఏ. ఎల్ ఎల్ బి) గారును వెళ్లెదరనియు తెలియుచున్నది. పర్యటన వివరములు ముందు తెలియగలవు.

"కార్యదర్శి" ప్రత్యేకముగా వ్రాయదలచిన నాను ప్రస్తుతము వరంగల్లు జిల్లా సుధీర బాలా కొత్తపేటలో "ఆను చిరునామాను వ్రాయున్నము. సాధారణముగు ప్రతి వ్యవహారము ఎప్పటివలెనే" ఆంధ్రమహాసభ, రెసిడెన్సి బజారు, హైదరాబాదు "అను చిరునామాతో జరుప వచ్చును." అని కేంద్రసంఘ కార్యాలయమువారు తెలుపుచున్నారు.

డాక్టరు హైదర్ నవాజు జంగ్ గారు

ఇటీవల ప్రకటింపబడిన ఫర్మానా ప్రకారము శ్రీవారి శాఖా మంత్రులగు డాక్టర్ హైదర్ నవాజ్ జంగు బహద్దర్ ఎల్ ఎల్, డీ గారి ఉద్యోగకాల పరిమితి యింకొక వత్సరము పెంచబడెను

మౌలానా షౌకతలిగారు

వీరు గత ఆదివారమునాడు బొంబాయినుండి విచ్చేసి బ్యారిష్టర్ అసదు గారియింట బసగావించి యున్నారు వీరు ఈ రెండుమూడు నెలవులందు నిజాము రాష్ట్రమునందు పర్యటనము సలుప నున్నారని తెలియుచున్నది.

ఆర్య సమాజము; ప్రజాసేవా సంఘము

గత సంవత్సరమువలెనే యీ సంవత్సరము కూడ ప్లేగు రోగ పీడితుల బాధా నివారణార్థము కొరెండు సంఘములెంతయో పాటుపడెను ప్రజాసేవా సంఘ కార్యదర్శులగు ధర్మవీర్ వామన్ నాయక్ గారి సేవా ప్రశస్తి, లాలా గయా ప్రసాద్ గారి కృషి మిక్కిలి ప్రశంసార్హములై యున్నది.

సంస్థానముల విడుదల

సర్ జార్ జంగ్ కిర్మిటకాలగారి సంస్థానము మరియు ఇబ్రాహీముగారి సంస్థానము కోర్టుఆఫ్ వార్డ్సు నుండి విడుదల చేయబడినవి

ఈ క్రింది నంబరులు గల వారలు వ్యాయామపరీక్షలో మొదట తరగతియందు తీరిరి

౧, ౪, ౫, ౧౨, ౧౧, ౧౩, ౧౪, ౧౫, ౧౮, ౨౪, ౨౫, ౩౦, ౩౪, ౩౯, ౪౧, ౪౩, ౪౯, ౫౪, ౬౬, ౭౧, ౭౮, ౮౦, ౮౨, ౮౩, ౮౫, ౯౦, ౯౪, ౯౫, ౯౭, ౯౮, ౧౦౯, ౧౨౨, ౧౨౫, ౧౨౯, ౧౪౬, ౧౫౨, ౧౬౨, ౧౬౪, ౧౭౩, ౧౯౫, ౨౧౦, ౨౧౩, ౨౧౬, ౨౧౭, ౨౧౯, ౨౩౭, ౨౪౨, ౨౪౮, ౨౫౪, ౨౫౭, ౨౬౪, ౨౭౩, ౨౭౫, ౨౮౧, ౨౯౨, ౩౦౯, ౩౧౧, ౩౧౪, ౩౧౭, ౩౨౫, ౩౩౨, ౩౩౯, ౩౪౦, ౩౪౧, ౩౪౨, ౩౪౩, ౩౪౪, ౩౪౮, ౩౫౩, ౩౫౪, ౩౬౮, ౩౭౭, ౩౮౪, ౪౨౦, ౪౨౧, ౪౬౧, ౪౮౨, ౪౮౬, ౫౧౩, ౫౧౫, ౫౨౦, ౫౨౧, ౫౫౦, ౫౭౭, ౫౭౮, ౫౮౦, ౫౮౧, ౬౦౪, ౬౦౮, ౬౧౮, ౬౨౧, ౬౩౨, ౭౧౩, ౭౧౪

నాభా మహారాజు

అరెస్టు తదనంతరము

నాభాగారి రైల్వే స్టేషనులందు 21 వ తేదీని ముద్రాసుచేరవలసి యుండెను కాని వేరొకస్టేషనులో అవ్వుజరుగునని తెలిసి కొందరు, ఆ నాటుగా దొరతనమువారు ప్రోగ్రాము మార్చివేసిరి. చెంగల్పట్టునుండి మతి రెండు బండిలో అరకోనము దారిని కొడైకనాలుకు గొంపోయిరి. అచ్చట వీరికి తగిన ఏర్పాటులు చేయుటకు మద్రాసు సి ఐ డి ఇన్స్పెక్టరు జనరలుగారు పోయిరి

మహారాజాగారి తంతి

మహారాజా గారికి సంభవించిన ఆపదపట్ల విచారమును సానుభూతిని దెలుపుచు, వారిపక్షమున న్యాయమునకై శక్తివంచన లేక పోరాడుచున్నామని దెలుపుచు, ఈ కష్టసమయమున ధైర్యము కలిగియుండవలెనని కోరుచు హిందూస్థానీ పత్రికా సంపాదకులగు మాల్వియా మహాశయులు, జిన్నా లాలాగారు తంతులు పంపిరి. ఈ సానుభూతికి కృతజ్ఞత దెలుపుచు, తమ ఆరోగ్యము బాగుగనున్నదనియు, ఖైదీయయినప్పటికి కష్టము అనుభవించుటలోనే సుఖమున్నదనియు, తంతి మూలమున ప్రత్యుత్తర మిచ్చిరి.

శాసనసభలో చర్చ

ఇండియాయందు ఫిబ్రవరి 21 తేదినాడు శాసనసభలో నాభా మహారాజాగారి విషయమున జరిగిన అక్రమమునుగూర్చి చర్చ జరుపుటకై, సభా కార్యక్రమము నిలుపుదల చేయవలెనని సర్దారు గులాబు సింగు గారొక ఉపపాదన గావించిరి. ఆజపతిరాయి మదనమోహన మాలవ్యా, శ్రీనివాస అయ్యంగారు, జిన్నా గారు ఈ ఉపపాదనను బలపరచిరి. కాని సర్ మాల్కం హెయిలీ, సర్ డెనిస్ బ్రే గార్లు ఈ తీర్మానము సభా కార్యక్రమ నియమములకు విరుద్ధముగ నున్నదని ఎదిరించిరి. అజమ్ ఖాయి, గులాబ్ సింగు, మొదలగువారిది శాసనసభా కార్యక్రమములోనిదేయని వాదించిరి నాభా మహారాజాగారిని బ్రిటిషు ప్రాంతమున పట్టుకొనుట చేతను, అప్పుడు గురుచరణ సింగుగారికి సామాన్య పౌరుని హక్కు మాత్రమే గాని, సంస్థానాధిపుని హక్కులేదని గాని, హేయని మాట్లాడుటకూర్చి సభలో చర్చజరుపు నధికారము గలదనియు వాదించిరి కాని అధ్యక్షులగు పటేలు గారీ ఉపపాదన క్రమము నిరాకరించిరి ఇదిభారత ప్రభుత్వమునకు, దేశీయ సంస్థానాధిపతులకును సంబంధించిన సమస్య గాన సభానియమములబట్టి చర్చ కీలుపడదని నుడివిరి

నూతన మహారాజు

మహారాజాగారిని ఎరగుపడిన మరుసటి దినముననే కుమారుడగు టిక్కా సాహెబుగారికి పట్టాభిషేకము జరుప నిశ్చయించెను. మహారాణి గారి ధైర్యమున ఇండియా దొరతనమువారి ఏజెంటు తెలివిగా చిన్న కొమారుడు ప్రత్యుత్తరమీయక మహారాజాగారు అరెస్టు చేయబడిరనియు, టిక్కా సాహెబుగారి పట్టాభిషేకము వెంటనే జరుగవలెనని నాభాకు ప్రయాణము కావలెనని కోరిరి. మహారాణిగారు తమ భర్తగారిపట్ల చేసిన అన్యాయము సమర్థించవలెనని 24 గంటలలో ప్రత్యుత్తరమియ్యవలెనని, పట్టాభిషేకము జరిగినచో రాణిగారే పోషకురాలుగా నుండవలెనని తెలిపిరి. మహారాణిగారి ప్రత్యుత్తర మింకను తెలియరాదు

అమెరికా-కోటీశ్వరులు

విశేషాదాయముల మీద విధించే అపరిమితమైన పన్నులనుగురించి అమెరికాలో చాల తీవ్రంగా విమర్శలు బయలుదేరినవి అసామాన్యమైన సూపర్ టాక్సులు వాణిజ్య పారిశ్రామిక ప్రయత్నాలను నశింపజేసి దేశైశ్వర్యమును క్రిందకు అణచివేయుటకు దేశ కూర్చుచున్నట్టు చిత్రిస్తున్నారు. అమెరికా కాంగ్రెసుకూడ విపరీతమైన ఆందోళనకు పాల్పడి సుంకాలను తొలగింపజేయుటకు ప్రయత్నిస్తున్నది. ఇది యిట్లుండగా ఖజానా డిపార్టుమెంటువారు ఇన్కంటాక్సు రిపోర్టును ప్రకటించి సంపాదనలపైన ధనరాసులను వెల్లడిచేసి ఆశ్చర్యము కలుగజేసినారు

1920 సంవత్సరములో 228 మంది 10 లక్షల డాలర్లు (30 లక్షల రూపాయలు) కంటె ఎక్కువగా ఆదాయమును చూపినారు. యీ కోటీశ్వరుల అందరి ఆదాయము కలసి 42 కోట్ల డాలర్లు అందులో ౧ కోటి 10 లక్షల డాలర్లు ఇన్కంటాక్సు గట్టి ఒకనికి సంవత్సరంపొడుగునా కంటాలు పడేను 40 కోట్లు 90 లక్షల డాలర్ల స్వల్ప సొత్తు మనుమాత్రము మిగుల్చుకొన్నారు పాపం!

ఆ సంవత్సరంలోనే ఇంకొక 14 గురికిపేము 10 కోట్లు 10 లక్షల డాలర్లను జేబులలో వేసుకొన్నారు దయా దాక్షిణ్యాలులేని క్రూర ప్రభుత్వం ౧ కోటి 70 లక్షల డాలర్లు ఇన్కంటాక్సుగా గుంజె 8 కోట్ల 40 లక్షల డాలర్లు యీ 14 గురికి ఆ సంవత్సరం ఖర్చులకుగా నిలిచినది.

కొద్ది కాలంవరకు అమెరికాలోవలెనే అపరూపంగా వుండేది ఇప్పుడు లక్షాధికారి అంటే ప్రత్యేకత లేదుమాటకు. 10 లక్షల డాలరులను కలిగియుండుట (30 లక్షల రూ) అంతగొప్ప కాదు. ఖజానా లెక్కల ప్రకారం ఇట్టివారు వేలకువేలు ఉన్నారు. ఇప్పుడు సువర్ణాక్షరాలతో పేరు వ్రాయాలంటే 10 లక్షల డాలర్ల ఆస్తి వుంటే చాలదు కాని, 10 లక్షల డాలర్ల సాంవత్సరికాదాయము మొదలవలెను.

యుద్ధ ప్రకటనానికి ముందు 1914 లో 10 లక్షల డాలర్ల ఆదాయము కలిగినవారు 60 మంది మాత్రమే వుండినారు యుద్ధంతో కంపెనీలుపెరిగిన 1916 లో వీరి సంఖ్య 206 కు వృద్ధి అయినది. తరువాత సంవత్సరములలో ఇన్కంటాక్సును తప్పించుకొను సూత్ర సమాధానాల నవలంబించినందున సంఖ్య కొద్దిగా తగ్గినది. కాని 1926 లో సంఖ్య 207 అయినది, 1927 సం॥ లో క్రిందటి లెక్కలవలెనే దిగుచేస్తూ 10 లక్షల డాలర్ల ఆదాయముగలవారి సంఖ్య 228కు పెరిగినది, 50 లక్షల డాలర్లవారి సంఖ్య రెట్టింపు అయినది

ఈ పెద్దమొత్తాలు పెరగగా చిన్న మొత్తాలలో కొద్దిమార్పు జరిగింది, కొంచెం మంది ౧ వేల డాలర్ల ఆదాయం వచ్చినవారి సంఖ్యను, పైవారి సంఖ్యతో పోల్చి చూస్తే కొంచెం కాని తగ్గినది 1 మొదలు 2 వేల డాలర్ల సంవత్సరాదాయము గలవారి సంఖ్య 10, 71, 492 నుండి 10, 16, 183 కు తగ్గింది 2 మొదలు 3 వేల డాలర్లవారి సంఖ్య ౧, 42, 528 నుండి 8. 35, 711 కు తగ్గింది. 3 మొదలు 5 వేల డాలర్లవారి సంఖ్య 18,27,088 నుండి 12,56,966 కు తగ్గింది.

ప్రపంచంలో పరిశ్రమలకు ప్రధాన కేంద్రం పెరుగుతున్న ధనరాశులు ఈ లెక్కల ప్రకారం స్థూలంగా పరిపక్వ వృద్ధి పొందుతుంటం లేదని తెలియుచున్నది ఇది ఇటుండగా యుద్ధఋణము 1903 కోట్ల పౌనులు అమెరికాకు రావలసియున్నవి (సమదర్శిని)

గ్రామ సమాచారములు

భాషాకల్పవల్లీ సంఘము

ఈ సంఘభవనమునందు ప్రతివారము విద్యావిషయికోపన్యాసములు చర్చలు జరుగుచుండెనని సంగతి అందరికి విశదమే. అవికొన్ని మాసములనుండి పెక్కు మొదలగు కారణాంతరములచే ఆగిపోయినవి. తిరిగి వాటిని 26 వ ఫిబ్రవరి నుండి ప్రారంభించితిమి. నాటిసభ బ్రహ్మశ్రీ కొవ్వలి వెంకటశాస్త్రులు వారి యధ్యక్షత క్రింద సమావేశమాయెను. అందు గోదావరి జిల్లా పాలకోలు నివాసులగు బ్రహ్మశ్రీ సెంగల్వల సత్యనారాయణ రావుగారు భక్తిని గూర్చి ౨ గంటలు గంభీరోపన్యాస మొసంగి సభ్యులనందరి సంతోష పూరితులజేసిరి. సుమారు రెండు మూడు వందల ప్రేక్షకులచే సభాభవనము క్రిక్కిరిసి పోయెను.

గద్వాల

(స్వకీయవిలేఖరి)

రాజ్యము విడుదల

ఒక వారముక్రిందట ఊరిలో నంతటను మోటారు బండిలో జనుల కందరకును చక్కెర పంచిపెట్టబడెను. దీనికి కారణమేమని విచారింపగా "మహా రాణీగారికి రాజ్య మిచ్చినారు" అని జనులనిరి. అనగా సంస్థానము కోర్టు నిగరానుండి [బహాల్] విడుదల యైనదని విశదమయ్యెను. ఈ శుభవార్తను తెచ్చినవారికి ౧౧౦౦ రూపాయిల బహుమానము నొసంగెనట.

ఎట్లు

సంస్థాన మేవిధముగా బహాలైనది యెవ్వరును నిష్కర్షగా చెప్పజాలరు. ఎంతో విదంతులయ్యె. కాని జనులనేకులు నీ ప్రకారముగా చెప్పుకొనుచున్నారు. మహా రాణీగారు ఒక అవ్వల్ దర్జా తాలూకుదారును నియమించి యతని ద్వారా పరిపాలనము చేయు నట్లు ఒప్పుకొనెనట. మరియు మాలుగుజారీ ఖాతావారిప్పటిప్పుడు తనిఖీ చేయుచుందురట. సంస్థానములో భూముల న్నియు క్రొత్తగా పైమాయిషీ కావలెనట. మరియు మహా రాణీగారు తమజీవితములో నెవ్వరి సంతతివారినైన నొకరిని దత్తు తీసుకొన వచ్చునట

ఇందెంత సత్యమున్నదో తెలియదు. అయినను ౯౦౦ పుటలలో బడిబాలో బాగుయనిగదా! అప్పటి సంతోషము విశదమగును. బుధవారము నాడు మహా రాణీగారి పట్టాభిషేక మహోత్సవము జరుగుచున్నదని జనులు చెప్పుకొనుచున్నారు.

అరవమూడి అయ్యంగారు

కొలది దినములక్రిందట సుప్రసిద్ధ కవి చిన్ని ... గారగు అరవమూడి అయ్యంగారు మా గద్వాలకు విచ్చేసి యుండిరి. ఇచ్చట నొక వారముండి మద్రాసుకు వెళ్లిరి.

వనపర్తి మహారాజు గారు

శ్రీయుత రాజా రామదేవరాయులు గారు ఆదివారమునాడు సాయంత్రము గద్వాలకు విచ్చేసి యుండిరి. వీరికి అగ్రహారములో బసయేర్పాటు చేసిరి. మరల సోమవారమునాడు మోటారులో వనపర్తికి ప్రయాణమైరి.

ధారాశివ (ఉస్మానాబాద)

దౌర్జన్యము

మా గ్రామమున నొక దేవాలయమునందు శ్రీయుత సేటు వేమయ్యగారి పట్టుదలచే విగ్రహములు స్థాపింపబడెను. వారియొద్ద నలువేలంత ధనమును, విలక్షణమగు నధికారుల దయను గలిగియుండిన విట్టి విషయ పరిస్థితులలో నా మూర్తులు స్థాపింపబడినవై యుండును. ఇప్పటికిని గవర్నమెంటు వారి యనుమతి దొరకిన తరువాత మహమ్మదీయులా మసీదు సరదు పెట్ట ప్రయత్నించిరి. ఊరేగింపున కాటంక పెట్టెదమని, యీ పెదమని బెదరించిరి. వారికీర్తనా సమయమున పెండ్లి యూరేగింపు నిమిత్తము జేసికొని కేకలు పెట్టనున్నను, పోలీసువారి నడ్డగించినను వారిని అక్రమోపట్టక కీర్తన సలుపుదురని సేటు వేమయ్యగారిని పెట్టిపెనను, తిట్టినను, లాఠీ ప్రహారము లొసంగిరి. అంతటితో నాగక యూరేగింపునకే ఆధారమగు జిల్లా వారి యూరేగింపు నాటివారికే కోటేరము చేరము నాకాపించి యభియోగమును దెచ్చిరి. శాంతికి భంగ మగునను మిషపై యిచ్చట జరుగుచున్న యుత్సవము! నాడకేయుటకై యుదాలతు జిల్లానుండి హుకుం తెప్పింప ప్రయత్నించిరి. కాని యిచ్చట తాలూకు దారగు మౌలానా అబ్దుల్ ఖాదర్ ఖాన్ సాహెబు గారియొక్కయు, పోలీసు మొహతెమింగు మాలీ అజ్మతుల్లాఖాన్ సాహెబు గారియొక్కయు బాక చక్యము వల్లను, సుప్రయత్నమువలనను ఆయుత్సవము నిర్విఘ్నముగా నెరవేరినది వారి కెంతయు కృతజ్ఞులము. (నిజాము విజయ)

రేమిడిచర్ల

గ్రంథాలయము

మా గ్రామమున ౧౯౧౧ సం॥ సెప్టెంబరు నెల్లూరు తేదీనాడు శ్రీ సిద్ధమల్లేశ్వర స్వామివారి పేర నీ గ్రంథాలయము భాషాభిమానులచేత నొసంగిన ౨౫౦ ప్రాచీన గ్రంథములతో నొకపూరి యింట స్థాపింపబడెను. పిమ్మట ౧౯౧౯ వ సంవత్సరము న శ్రీమతి చింతా వెంకట సుబ్బమాంబమ్మగారు దాతృత్వమునకు తాము ఆలయమును కట్టించుచున్న ధర్మశాల యందు ప్రత్యేక సౌకర్యములతో నిర్మించి యిత్తుమని వాగ్దాన మొసంగి ఆపై దయచేయింప గ్రంథాలయ బాలికారము ఆ సంవత్సరమునే స్థాపింప జేసితిమి. వాటినుండి గ్రంథాలయము వృద్ధినొందుచుండెను. కొందరు భాషాభిమానులు తమ రోసంగుచుండిన శాశ్వత చందాయేగాక కొందరి ధర్మచందాలను ప్రోగుచేసి భాషాలయమునకు స్థిరాదాయము కాగల వసతి యేర్పరుప నగునని తలంచుటచే సుమారు ౫౦౦ రూప్యములకు నొకస్థలమును కొంటిమి, అప్పటికి మా గ్రామము లోకల్ ఫండు పాఠశాలకు వసతియగు గృహము లేకుండుట వలన పాఠశాలవారికే నెల ౧కి నాల్గు రూప్యములకు అద్దెకు యిచ్చి దానివలన వచ్చు ఆదాయము గ్రంథాలయమునకు ధనముగా చేర్చుచుంటిమి. ఇందువలన మా యుభిమతము లిరువురకు పూర్తి యాయెను. మొకటేని గ్రంథాలయాభివృద్ధికి ధనము లేనందున బాలుర కనుకూలమగు ఇల్లు సమకూడెను. ఇట్లు మా గ్రంథాలయము పాలిక నేటికి కాల్యావస్థనుండి యౌవనావస్థకువచ్చి ౧౨౦౦ గ్రంథ రాజములతో డను రెండు వార సపత్రికలతోను ఒక ద్వివార పత్రికతోను రెండు మాస పత్రికలతోను ఒక దినపత్రికతోడను విరాజిల్లుచున్నదని ప్రాయశ్చిత్తముగ సంగ్రహించుచున్నాము.

పాఠశాల

మా గ్రామమున సర్కారువారి సహాయ ద్రవ్యముతో (గ్రాంటు) నొక యుపాధ్యాయునిచే పాఠశాల నడుపబడు చుండెను ఇట్టివిధ బాలుర వృద్ధికా తోడ్పడుటచే విద్యాశాఖాధికారులకు మా గ్రామము లోకల్ ఫండు పాఠశాల పుండదగిన జన సంఖ్య కలదని మేము మొదలగు సంగతులతో సమ్మతము నను తెవాలా మాలమునను ఆనాటి మహాజర్ల నంపుకొనుసంతటికి కొంత కాలమునకు మా మొర చెవినిడి యిరువురు పాధ్యాయులు గల యొక పాఠశాలను లోకల్ ఫండు ద్రవ్యముతో నడుపునట్లు ప్రసాదించియుండిరి.

తరువాత ఆరంభ కారణమో లేక మరియే కారణమునకో గాని విద్యా విధానము బాగుగనే జరిగినది. గాని పిమ్మట విద్య గరపు స్థితియు ఉపాధ్యాయుల ప్రవర్తనయు మిక్కిలి శోచనీయావస్థకు వచ్చెను. అందువలన మేము మానుకొండకు వెళ్లి మండల విద్యాశాఖాధికారి (మొహతెమిం జిల్లా తాలీమాత్) గారి సమ్ముఖమున మా పాఠశాల దుస్థితిని గూర్చియు మా గ్రామము సరిహద్దుకడ నుండుట మొదలగు సంగతుల విన్నవించుకొని మా పాఠశాలను ఒక సంఘము యాజమాన్యమున నుంచిన పో సర్కారువారు మా యొసంగ దయార్ద్రహృదయముతో లోకల్ ఫండు ద్రవ్యమునుండి వెచ్చించుచుండిన నెల ౧కి ముప్పది పదకొండు రూపాయలకు ఫలితము దక్కునని విన్నవించుకొని సంతట ప్రీతాను మిక్కిలి ఆనందించి మా యభిమత ప్రకారము మా గ్రామములో నొక కమిటీని పాఠశాల విద్యా విధానమును కనుగొనుచుండుటకు నియమింప సెలవిత్తుమని అప్పుడే ఉదుగు అధికారులకు వ్రాసి కొందరు సభ్యులతో నొక సంఘము స్థాపింపబడెను. అంతట మేము మిగుల ఆనందించితిమి, గాని పైపను అన్యథా చేసెను. కమిటీవారు విద్యాలయమును గూర్చి వ్రాసుకొను సరఖాస్తుల తోబడి యే గాని బాగుల ప్రస్తుతగము లేమిం జేసి కొంత కాలమునకు వారును మూకీభావము వహించిరి. అందువల్ల మా బాలుర విద్యాభివృద్ధికి సాధ్యపడుటయే గాక సిని గమనవలసిన యీ పాఠశాలయందు ప్రవర్తన మిగుల అవస్థ గాయకముగా యుండుటయే యున్నది. ఇందువల్ల విద్యాశాఖాధికారుల కార్యక్రమము వారి పర్యటనము యేస్థితియందున్నదో చదువరులు గమనింతురని విన్నవించుకొనుచూ ఇంతట ముగించుచున్నాము.

విశేషములు

కే మిన్నుబడు మండేను లండనులో ఒకగుడి కేడిట్టి దహనములు లేకపోయినను, ఇంకను ఈ విరాళము పొందుచున్నది

టెలిఫోను

టెలిఫోను తీసీవరు చేయుట కుపయోగించు లోహములు పదార్థములు కడు చిత్రములు అల్యూమినియము, పట్టు-రబ్బరు, రబ్బరు, జనపనార, పింగాణి, అభ్రకము, ఇత్తడి, తగరము, రాగి, వెండి, ఇనుము, సున్నము, జింకు, బంగారము, ప్లాటినము— ఇవన్ని కలిపి తీసీవరు తయారు చేయుదురు

పొగాకు

ఇంగ్లీషువారు గొప్ప చుట్ట త్రాగుదురు వారు ౧౯౩౩ వ సంవత్సరమున సుమారు ౩౪ కోట్ల పౌండ్లు బరువుగల పొగాకును, పొడుమును కేశములకుం డి తినుచు చేసిరి

సముద్రమునుండి నూనె

ప్రపంచములోని నేటి నూనె గనులన్నియు ఎండిపోయినను, నూనెకు కొఱతే యుండదని శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు ఇపుడు నేటి నూనెగనులన్నియు, ఒకో నాటిస్థలా ప్రాంతము సముద్ర మునుపయి యున్నప్పుడు తయారయిన నూనె నూతులనియే అభిప్రాయ పడుచున్నారు పరీక్షించిన సముద్రములోని అన్ని విధములగు జలచరములు నూనె కొద్దిగనో గొప్పగనో కలిగియున్నవని తెలియుచున్నది ఒక టన్ను [illegible] శాస్త్రజ్ఞులు సముద్రపు పురుగుల పాచినుండి తయారవునో పరిశోధన చేయుచున్నారు

కీటకములు

వ్యవసాయమునకు, తోటలకు, కీటకముల వలన ఎంతయో నష్టము కలుగుచున్నది ఇట్టి కీటకములు ౧౧ లక్షలు గలవట, ఫలముల వృక్షములకే నాశనము చేయు కీటకములు మాత్రము ౩ లక్షలు గలవు.

యాత్రికుడు

రయ్యత్

(అర్దూ వార పత్రిక)

ఇదారు ౩౨ ఏ తేది మొదలుకొని ప్రతి గురువారము హైదరాబాదునుండి వెలువడును ఇందు దేశ వార్తలు కవుర్లులు, సైనిక, సాంఘిక, విజ్ఞాన ముఖ్యముగా రాజకీయ విషయములును, సమయానుకూలముగ యోగ్యమగు చిత్రములును, ముద్రింపబడును డబల్ క్రౌన్ సైజున ౧౨ పేజీలతో నుండును సాలీ చందా రు ౪-౦-౦ లు

మేనేజర్ రైయతు కార్యాలయము

త్రూపు బజారు, హైదరాబాదు దక్కన్

ఆంధ్రనిధి

[illegible]

ఈ క్రింది మహాశయులు ఆంధ్ర విద్యార్థి వాస్తవ్యులు ఆంధ్రనిధికి చందాలను దయచేసి యున్నారు వీరికి కృతజ్ఞతతో వందనములు చేయుచున్నాము

ఈ చందాలను వసూలు చేయుటకు సహాయము చేసి యిచ్చిన మా మిత్రులు, దేశ కార్యకర్తలు యగు శ్రీయుత అవధాని గారికి కృతజ్ఞత ప్రకటించుచున్నాము వీరి యుపాహారంబు ఇతర గ్రామ వాస్తవ్యులకు ఆదర్శము కాదగియున్నది

1	మ రా వాసుదేవరావుగారు వకీలు	1—0—0
2	బ్ర శ్రీ ఒక్క అనంతశాస్త్రిగారు	1—0—0
3	మ రా కొమరపల్లి నరసయ్యగారు,	0—8—0
4	,, సాతినాం రాజేశ్వరరావుగారు	1—0—0
5	బ్ర శ్రీ తోకే గాదిరామన్న గారు, మ శాస్త్రి గారు	2—0—0
6	మ రా దొంతుల రామయ్య గారు	0—8—0
7	,, ఇల్లెందుల సీతారాంగారు	0—8—0
8	,, రామస్వామి యాదవగారు	1—0—0
	మొత్తము రు	8—8—0


,,ఆంధ్రసటీరము'' హైదరాబాదు ౧౯—౫—౩౩ } మా హనుమంతరావు కేంద్రసంఘము కారదర్శి

ప్రభుత్వోద్దేశమును పూర్తి జేయును.

ప్రపంచము నందన్ని సంస్థలును డాడ్జ బ్రదర్సు కమ్పెనీ బండ్లను వాడుచున్నవి. ఉష్ణకాలంలోని ఎండను, [illegible], చలికాలమునందును, వర్షాకాలంలోని [illegible]. [illegible] ఇతర ప్రభుత్వ శాఖలను [illegible] బండ్లను వాడవలెనని చెప్పిన చాలును.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, మన్నికైన ఇతర భాగములును [illegible] ప్రయోజనము [illegible] మీకే తెలియగలదు. అనేక [illegible] ఇతర రకముల బండ్లకన్న డాడ్జ బ్రదర్సు కమ్పెనీ బండ్లు [illegible] మెరుగైనవి, [illegible] ఖర్చు [illegible].

ఇతర వివరములు కోరినయెడల తెలుపగలవారము. దయచేసి [illegible] వ్రాయవలెను.



The Car for Today—and Tomorrow

Dodge Brothers Four supports the contention of leading automotive engineers that the car of the future will be comparatively light and of medium wheelbase.

For it will travel rough roads with greater comfort than other cars of its weight, and forge its way through traffic as no larger car can do with safety.

Dodge Brothers motor has always been noted for economy of fuel and oil but in this new Four with the famous "124" motor, oil economy is made more certain by an improved lubrication system and gasoline consumption is reduced one fifth.

DODGE BROTHERS MOTOR CARS

బొంబాయి సైకిలు అండు మోటారు ఏజెన్సీ లిమిటెడ్.

[illegible], ౧౪౩, జేమ్సుస్ట్రీటు,

సికింద్రాబాదు (దక్కను.)

[illegible]

[illegible]

REG. No. N. 45.

REG. No. M. 2185

గోలకొండ పత్రిక

కార్యస్థానము హైదరాబాదు, దక్కను.

సంవత్సరము చందా రు. ౭-౦-౦

అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦

విడి పత్రిక ౦-౧-౮

శ్రీయుత

STAMP.